అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
# జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..



ఫోన్‌ట్యాపింగ్ నిందితులపై ఇంటర్‌పోల్‌కు సిబిఐ

5

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -10 గురువారం 6 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01
Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# అంతర్గత విషయాలు బయట చర్చిస్తే ఖబడ్దార్

- నటనలు మాని...పార్టీకోసం నిజంగానే పనిచేయండి
- కాంగ్రెస్ శ్రేణులకు మీనాక్షి నటరాజన్ హెచ్చరిక

**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):** పార్టీ అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టొద్దని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు. అంతర్గత విషయాలపై బయట చర్చ పెట్టిన వారిపై చర్యలు తప్పవని అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ అనుబంధ సంఘాల సమావేశంలో ఆమె మాట్లాడారు. నివేదికలు ఇవ్వకపోయినా వారి పనితీరు ఏంటనేది తమకు తెలుస్తుందని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్నది ఎవరు..? పనిచేసినట్టు యాక్టింగ్ చేస్తున్నది ఎవరనేది కూడా తెలుస్తుందంటూ చురకలు అంటించారు. పార్టీ కోసం సమయం ఇవ్వండి.. పార్టీ అంతర్గత విషయాలు బయట చర్చ చేయకండి.. అలాంటి వారిపై చర్యలు తప్పవు అని హెచ్చరించారు. తన పని తీరు నచ్చకపోయినా.. రాహుల్, సోనియాకు ఫిర్యాదు చేయొచ్చు అన్నారు. ఐదు రోజుల క్రితం మధ్య ప్రదేశ్ నుంచి రైలులో హైదరాబాద్?కు వచ్చిన మీనాక్షి నటరాజన్.. పార్టీని సెట్ చేసే



పనిలో నిమగ్నమయ్యారు. సింప్లిసిటీకి ప్రాధాన్యం ఇస్తూ.. అంతర్గతంగా ఉన్న సమస్యలకు పరిష్కారం చూపుతూ ఆమె సమావేశాలు సాగుతున్నాయి.తన దృష్టిలో పడాల్సిన అవసరం లేదంటూనే.. పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయాలని నేతలకు సూచిస్తున్నారు. ఇవాళ ఉదయం పీసీసీ చీఫ్?మహేశ్ కుమార్ గౌడ్?తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన మీనాక్షి నటరాజన్ ఎమ్మెల్సీ అభ్యర్థులపై చర్చించారు. అనంతరం పార్ట అనుబంధ సంఘాల నాయకులతో మాట్లాడారు. తర్వాత ఆదిలాబాద్ జిల్లా నేతలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక అంశాలను ప్రస్తావిస్తూనే పలువురికి చురకలు అంటించారు.**మిగతాది 2లో...**

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

- రెండు స్థానాలను కైవసం చేసుకున్న బిజెపి
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా అంజిరెడ్డి గెలుపు
- సత్తాచాటి కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన బిజెపి

**హైదరాబాద్మార్చి5(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. అనూహ్యంగా బిజెపి రెండు ఎమ్మెల్సీలు గెలచుకుని సవాల్ విసిరింది. ఇప్పటికే టీచర్ ఎమ్మెల్సీ గెల్చుకున్న బిజెపి, కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీని కూడా తన ఖాతాలో వేసుకుంది. గ్రాడ్యుయేట్ ఎన్నికల ఫలితాలపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాగా, కరీంనగర్ టీచర్స్,



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలు బీజేపీ వశం అయ్యాయి. మరోవైపు అంజిరెడ్డి విజయంపై **మిగతాది 2లో...**

# తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

- బీసీల రాజ్యాధికారం కోసం పోరాటం
- రేవంత్ ఒత్తిడితోనే సస్పెండ్ చేశారు
- బెదిరింపులకు భయపడేది లేదు : తీన్మార్‌మల్లన్న




**హైదరాబాద్,మార్చి5:** ప్రభుత్వం చేస్తున్న తప్పులను ప్రశ్నిం చినందుకే పార్టీ నుంచి నన్ను సస్పె ండ్ చేశారని తీన్మార్ మల్లన్న తెలిపా రు. బుధవారం మీడియాతో మాట్లా డుతూ... తనను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయించి రేవంత్ రెడ్డి చాలా పెద్ద పొరపాటు చేశారని **వివరాలు 2లో**

# బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

- బీఆర్ఎస్‌పై కక్షను రైతులను మీద చూపించొద్దు
- కాంగ్రెస్ నాయకులు కళ్లున్న కబోదులు
- కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని : తన్నీరు హరీశ్‌రావు


**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):**

బీఆర్ఎస్ చేసిన మంచిపనులను కాంగ్రెస్ పార్టీ కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తుందని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీమంత్రి హరీశ్‌రావు అన్నారు. గతంలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని కూడా చెరపేసే ప్రయత్నాలు సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారని దుయ్యబట్టారు. చిన్న కోడూరు మండలం, చంద్లపూర్‌లోని రంగనాయక సాగర్ ప్రాజెక్ట్‌ను హరీష్ రావు బుధవారం సందర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట నియోజక వర్గంలో 50వేల ఎకరాల్లో పంట సాగు అవుతుందని, తన కోరిక మేరకు ఒక్క టీఎంసీ నీటిని **వివరాలు 2లో**



# తగ్గుతున్న రాత్రిపూట ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):** రాబోయే రెండు రోజులు తెలంగాణలో రాత్రిపూట ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు వాతావరణశాఖ నిపు ణుడు టీ బాలాజీ తన ఎక్స్ అకౌంట్‌లో తెలి పారు. దీంతో రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశ మనం లభించనున్నట్లు పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల, పెద్దపల్లి, నిర్మల్, నిజా మాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, కరీంనగర్ జిల్లాలు కాస్త కూల్‌గా మారనున్నాయి. ఆ జిల్లాల్లో రాత్రి పూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు పేర్కొన్నారు. రాత్రితో పాటు తెల్లవారుజామున కూడా టెంపరేచర్లు కూల్‌గా ఉంటాయని పేర్కొన్నారు. మధ్యాహ్నం వేళ యధావిధిగా ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. కొంత వరకు



హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. హైదరాబాద్ నగర ప్రజలకు కూడా కొంత గుడ్‌న్యూస్ చెప్పారు. ఇవాళ్టి రాత్రి నుంచి హైదరాబాద్‌లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గనున్నట్లు తెలిపారు. అయితే నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో హీట్ ఉన్నా.. ఉదయం పూట మాత్రం టెంపరేచర్లు తగ్గనున్నట్లు వెల్లడించారు. **వివరాలు 2లో**

# టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

- చురుకుగా సహాయక చర్యలు
- కార్పోరేట్ కాలేజీలకు దీటుగా జూనియర్ కాలేజీలు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్మార్చి5(జర్నలిస్ట్ వార్త):**

నల్లగొండ వరప్రదాయిని ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలడం చాలా దురదృష్ట కరమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ పూర్తి అయితే నల్గొండ నియోజకవర్గం పూర్తిగా సస్యశ్యామలమవు తుందన్నారు. టన్నెల్ వద్ద సహాయక పనులు చురుకుగా సాగుతున్నాయని, బిఆర్ఎస్ అర్థం లేని విమర్శలను పట్టించుకోబోమని అన్నారు. కార్పొరేట్ కాలేజీలకు ధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి కోమటిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహేంద్ర యూనివర్సిటీ సౌజన్యంతో గ్లూకోమా టెస్టింగ్ మిషన్లను



నూతనంగా ఏర్పాటు చేసిన కనగల్ పీహెచ్సీలో ఏర్పాటు చేయడం **మిగతాది 2లో...**



# కేంద్రం ఆదుకుంటున్నా.. నిందలు వేస్తారా..?

- నవోదయ పాఠశాలలు తెస్తే పట్టిచుకోరా
- సిఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ధర్మపురి

**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):** కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. సిఎం రేవంత్ రెడ్డి అవన్నీ మరచి ..కేంద్రం ఇస్తోంది.. కానీ కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని చేసిన వ్యాఖ్యలు సత్యదూరమని నిజాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు.. ఇటీవల ఓ సభలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణకు మోడీ 7 జవహర్ నవో దయ విద్యాలయాలు ఇచ్చారు. నా పార్లమెంట్ **వివరాలు 2లో**

# 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే..
- నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్





# బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

- ఎఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
- సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం

## తగ్గుతున్న రాత్రిపూట ఉష్ణోగ్రతలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పడిపోనున్నట్లు చెప్పారు. ఉత్తర భారతం నుంచి అకస్మాత్తుగా వీస్తున్న చలిగాలుల వల్ల ఈ మార్పు ఉంటుందన్నారు. ఉత్తర తెలంగాణ దిశగా ఆ శీతల గాలులు వీస్తున్నట్లు చెప్పారు. మార్చి 6, 7 తేదీల్లో.. ఉదయం ఉష్ణోగ్రతలు 10 నుంచి 12 డిగ్రీల మధ్య ఉండనున్నాయి. ఇక మధ్యాహ్నం మాత్రం 35 నుంచి 36 డిగ్రీల సెల్సియస్ ఉండనున్నది. మార్చి 5, 7 తేదీల్లో హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ జిల్లాల్లో హీట్ నుంచి రిలీఫ్ ఉంటుందన్నారు. ఉదయం పూట 14 నుంచి 15 డిగ్రీల టెంపరేచర్ ఉండనున్నది. ఇక మార్చి 9వ తేదీ తర్వాత మళ్లీ ఉష్ణోగ్రతలు మండనున్నాయి.

## 15 నెలల్లోనే రూ. 1.65 లక్షల కోట్ల అప్పు

- నాడు అప్పులు చేసి ప్రజల కష్టాలు తీర్చితే.. 
- నేడు అప్పులు చేసి జేబులు నింపుకుంటున్న సీఎం రేవంత్




**హైదరాబాద్‌మార్చి5(జర్నలిస్ట్ వార్త):** నాడు బీఆర్ఎస్ చేసిన అప్పులపై ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ.. నేడు 15 నెలలకాలంలోనే రూ. 1.65 లక్షల కోట్లు అప్పులు చేశారని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. నాడు అప్పు చేసి 70 లక్షల అన్నదాతలకు అండగా నిలిచి వారికి రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు ఖాతాల్లోకి వేసి.. రూ.28 వేల కోట్లు రుణమాఫీ చేసి.. రూ.6 వేల కోట్లతో రైతుబీమా చేసి.. లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం అందేలా చేసి.. వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు.. పారిశ్రామిక, గృహావసరాలకు 24 కరెంటు అందిం చి.. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల, సీతారా మసాగర్ కట్టి 45 వేల చెరువులు కుంటలు బాగుచేసి.. 45 లక్షల మందికి పైగా ఆసరా ఫించన్లతో అండగా నిలిచి.. కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, కళ్యాణలక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్, నర్సింగ్ కాలేజీలను ఏర్పాటుచేస్తే అప్పులు తప్పని రాద్ధాంతం చేశారని విమర్శించారు. 15 నెలల పాలనలో రూ.1.65 లక్షల కోట్లు అప్పు చేసి.. రుణమాఫీ ఎగ్గొట్టి.. రైతుబంధు ఎగ్గొట్టి.. రైతుబీమా లేకుండా చేసి.. కరెం టుకు కోతలు వేసి.. గురుకులాలను గాలికి వదిలేసి.. కాళేశ్వ రాన్ని ఎండబెట్టి.. పాలమూరు రంగారెడ్డిని పడావుపెట్టి.. శ్రీశైల ం సొరంగం కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం ఇది అని కాంగ్రెస్‌పై కేటీఆర్ మండి పడ్డారు. తట్టెడు మట్టి తీసింది లేదు.. ఒక్క పథకం అమలు చేసింది లేదు.. గల్లీలో గాలిమాటలు, ఢిల్లీకి ధనం మూటలు మోసుడు తప్ప.. 15 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏంటి అని నిలదీశారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు.. నేడు అందినకాడికి అప్పులు అని విమర్శించారు.

## రెచ్చిపోతున్న సైబర్ నేరగాళ్లు

- ఎమ్మెల్యే వేముల వీరేశంకు న్యూడ్ వీడియో కాల్
- డబ్బులు ఇవ్వాలని డిమాండ్.. పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్‌మార్చి5(జర్నలిస్ట్ వార్త):** రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు మరోసారి రెచ్చిపోయారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేసి న్యూడ్ కాల్స్‌తో బెదిరింపులకు దిగారు. న్యూడ్ వీడియో కాల్‌ను రికార్డు చేసి ఆయన మొబైల్‌కు పంపించడమే కాకుండా.. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివరాల ప్రకారం.. నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు నిన్న రాత్రి సైబర్ నేరగాళ్లు వీడియో కాల్ చేశారు. ఆ కాల్ లిఫ్ట్ చేయగానే అవతలి అమ్మాయి నగ్నంగా కనిపించింది. మొబైల్ స్క్రీన్‌పై ఆ సీన్ చూడగానే వేముల వీరేశం ఫోన్ కట్ చేశాడు. కానీ అదంతా స్క్రీన్ రికార్డు చేసిన సైబర్ నేరగాళ్లు.. ఆ వీడియోను ఆయనకే పంపించారు. తమకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆ వీడియోను కుటుంబసభ్యులు, మిత్రులకు పంపించడమే కాకుండా సోషల్‌మీడియాలో అప్‌లోడ్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కానీ ఆయన స్పందించక పోవడం తో ఆ వీడియోను కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు పంపించారు. ఆ వీడియో చూసిన వెంటనే సదరు నేతలు, కార్యకర్తలు వేముల వీరేశానికి ఫోన్ చేసి ఆరా తీశారు. దీంతో కంగుతిన్న ఎమ్మెల్యే.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. పోలీసుల సలహాలతో సైబర్ నేరగాళ్ల నంబర్‌ను బ్లాక్ చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు.





## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి)

అధికారిక ప్రకటన చేయనున్నారు. కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య పోరు నువ్వా, నేనా? అన్నట్లు సాగింది. రెండ్రోజులుగా సాగుతున్న కౌంటింగ్ ఉత్కంఠకు బుధవారం తెరపడడంతో విజేత ఎవరనేది తేలిపోయింది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీజేపీ.. ఇదే జిల్లాలకు చెందిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాన్నీ సొంతం చేసుకుంది. అయితే ఓట్ల లెక్కింపు రెండ్రోజులుగా ఎంతో ఉత్కంఠను రేకెత్తించింది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో ఫలితం తేలకపోవడంతో రెండో రౌండ్ ప్రాధాన్యత ఓట్లు లెక్కించారు. మంగళవారం రాత్రి 12 గంటల వరకూ ఆరు రౌండ్లు లెక్కించగా.. బీజేపీ అభ్యర్థి సి.అంజిరెడ్డి ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి వి.నరేందర్‌రెడ్డి కన్నా 6,931 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. వరసగా ఐదు రౌండ్లు ఆధిక్యం కనబరిచిన బీజేపీ.. 6, 7వ రౌండ్లలో మాత్రం వెనకబడింది. ఆరో రౌండ్‌లో నరేందర్‌రెడ్డి 211 ఓట్ల స్వల్ప ఆధిక్యం సాధించారు. ఏడో రౌండ్‌లో నరేందర్‌రెడ్డికి 600 పైచిలుకు ఓట్ల ఆధిక్యం లభించింది.అయితే చివరగా బుధవారం సాగిన ఓట్ల లెక్కింపులో అదృష్టం బీజేపీ అభ్యర్థిని వరించింది. దీంతో మొదట్నుంచీ గెలుపుపై ధీమాగా ఉన్న కాంగ్రెస్ నేతలపై ఒక్కసారిగా పిడుగుపడినట్లు అయ్యింది. ఈ విజయంతో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం వద్ద బీజేపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. విజేతలకు కేంద్రమంత్రి బండి సంజయ్, నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డిలు అభినందనలు తెలిపారు.

## తప్పులను ప్రశ్నించినందుకే సస్పెండ్ చేశారు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో.. చూస్తామన్నారు. "నన్ను సస్పెండ్ చేస్తే.. బీసీ ఉద్యమం ఆగిపోతుందన్న భ్రమలోంచి రేవంత్ బయటకు రావాలి. నాలాంటి వాళ్ళు పక్కన ఉండొద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరుకుంటున్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదన్న ఉద్దేశంతోనే కుల గణనను తప్పుగా చూపారు. 90 ఏళ్ళ తర్వాత కుల గణన చేస్తే.. చపట్లు కొట్టేటోడు కూడా లేడు. కుల గణనపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చకు రెడీ. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి రేవంత్ రెడ్డికి నన్ను సస్పెండ్ చేయించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తానన్న రాహుల్ గాంధీ హామీతోనే కాంగ్రెస్‌లో చేరాను. తన పక్కన వారు బానిస మాదిరి బతకాలని రేవంత్ కోరుకుంటారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానం. సొంత మంత్రులకే ముఖ్యమంత్రి పేరు గుర్తుకు రావటం లేదు" ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. 2011లో రాహుల్ గాంధీ చేసిన పనినే తాను చేసినట్లు తెలిపారు. మన్మోహన్ తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను రాహుల్ గాంధీ చించలేదా?.. కోమటిరెడ్డి బ్రదర్స్‌కు ఒక న్యాయం.. మల్లన్నకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం అగ్రవర్ణాలకు మాత్రమే అని వెల్లడించారు. ముఖ్యమంత్రి, మంత్రులు.. కులగణనలో నిర్లక్ష్యంగా పాల్గొన్నారని తెలిపారు. అగ్రవర్ణాలను ఎక్కువ చూపి.. బీసీలను తొక్కి పెట్టారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. పదే పదే తప్పులు మాట్లాడుతూ దొరికిపోతున్నారని అన్నారు. ప్లాన్ ప్రకారం కాంగ్రెస్‌ను ఖతం చేసే పనిలో సీఎం రేవంత్ ఉన్నారంటూ సంచలన కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ .. ప్రధాని మోదీ ఒకరికి ఒకరు సహకరించుకుంటున్నారన్నారు. మల్కాజిగిరి, చేవెళ్ళ, మహబూబ్‌నగర్ ఎంపీలను బీజేపీ గెలవటానికి రేవంత్ సహకరించారని ఆరోపించారు. బలమైన కేసీఆర్‌తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ ఎంపీగా వంశీచంద్ రెడ్డిని.. రేవంత్ రెడ్డే ఓడించారన్నారు. మహబూబ్‌నగర్, మల్కాజిగిరి ఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ .. తనను గెలిపించారా అంటూ మండిపడ్డారు. రేవంత్ కూర్చున్న సీఎం కుర్చీకి పునాది పడటానికి తాను కారణమని స్పష్టం చేశారు. "నా రెక్కల కష్టంతోని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటానికి నా పాత్ర కూడా ఉంది. కేసీఆర్ నియంత పాలనలో కాంగ్రెస్‌కు.. నా న్యూస్ ఆఫీస్ గాంధీ భవన్‌గా మారింది. నేను ప్రచారం చేసిన 45 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ 42 సీట్లు గెలిచింది. రేవంత్‌కు నచ్చకున్నా.. 2028లో బీసీ ముఖ్యమంత్రి ఖాయం. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ లాంటి వాళ్ళకు కాంగ్రెస్‌లో స్వేచ్ఛ లేదు. అధికారంలోకి వచ్చి 15 నెలలు అయినా.. కాంగ్రెస్ కార్యకర్తలు సంతోషంగా లేరు. గౌడ్ కోటాలో జగ్గారెడ్డి సతీమణికి కార్పోరేషన్ పదవి వచ్చింది. రెడ్డిలు పప్పు, బెల్లం లెక్క కార్పొరేషన్ పదవులు పంచుకున్నారు" అంటూ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు చేశారు. అలాగే సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మల్లన్న ప్రెస్‌మీట్‌కు బీసీ జేఏసీ నేతలు మద్దతు తెలిపారు.

## టన్నెల్ ప్రమాదం దురదృష్టకరం

(మొదటి పేజీ తరువాయి)

జరిగిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మొట్టమొదటగా కనగల్ మండల కేంద్రాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంచుకొని మార్చి 6 నుంచి 300 మందికి గ్లూకోమ టెస్టులు చేయనున్నామని చెప్పారు. 40 ఏళు నిండిన ప్రతి ఒక్కరు గ్లూకోమా టెస్టులకు సహకరించాలని కోరారు. మెరుగైన వైద్యం కోసం ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్‌సీ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని.. తొందరలోనే ప్రతి నియోజకవర్గంలో మోడల్ పీహెచ్?సీ ఏర్పాటు చేస్తామన్నారు.కనగల్ మండల కేంద్రంలోని తిమ్మన్నగూడెం నుండి సాగర్ హైవేకు రూ.15 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయని.. అతి త్వరలో రోడ్డు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే.. గ్రామాలలో లింకు రోడ్లను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కనగల్ మండల కేంద్రంలో జూనియర్ కళాశాల మంజూరు చేశామని.. వచ్చే అకాడమీకి ఇయర్ నాటికి బిల్డింగ్ పూర్తి చేసి కాలేజీ ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే.. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ హాస్టల్స్?కు నూతన బిల్డింగులను కట్టిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సమయంలో కూడా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిర్విరామంగా జిల్లా మొత్తం తిరుగుతూ.. ఆయా మండలాలలోని ప్రభుత్వ హాస్పిటల్స్, ప్రభుత్వ హాస్టల్స్?ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ జిల్లాను సురక్షితంగా చూసుకుంటున్నారని.. ఇలాంటి కలెక్టర్ మన జిల్లాలో పని చేయడం అదృష్టమన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, డీఎంహెచ్‌ఓ శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ కళ్యాణ్ చక్రవర్తి, మండల పీహెచ్సీ డాక్టర్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మండల ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఆదుకుంటున్నా..నిందలు వేస్తారా..?

(మొదటి పేజీ తరువాయి)

పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ లో ఒకటి చొప్పున రెండు వచ్చాయి. పార్టీలకతీతంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కూడా మాట్లాడాను. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఎక్కువగా చేరుతారు కాబట్టి జిల్లా కేంద్రంలో పెట్టాలని నిర్ణయించాం. నిజామాబాద్ లో స్టార్ట్ అయింది.. ఆర్డీ కొనసాగుతోంది. బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఆర్మూర్ లో పెట్టాలని ప్రెజర్ పెడితే నేను ఆయన్ను ఒప్పించుకున్నా. అన్నీ ఒకే అనుకున్నాక బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి నిజాం షుగర్ ఫ్యాక్టరీ ల్యాండ్ ఇచ్చారు. ఆ ల్యాండ్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే నిజాం షుగర్ ఫ్యాక్టరీ తెరవనట్టేనా. వీళ్లకు పని చేయడం చేతకాదు. చేస్తున్న వారిని చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. సుదర్శన్ లెటర్ హెడ్ కూడా కొట్టించుకోవడం లేదు. మంత్రి పదవి ఇచ్చాకే లెటర్ హెడ్ సిద్ధం చేసుకుంటాడట. ఆయనకు మతిస్థిమితం లేకుండా పోయిందని అనినారు. పనికిమాలిన రాజకీయాలతో మంచి ఇనిస్టిట్యూట్ లు రాకుండా పోతున్నాయి. గల్లీ లీడర్ లాగా మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. ఇంకా బుద్ధిలేకుండా మంత్రి పదవి కావాలని కోరుతున్నారు. నయా పైసా పని చేయడని కేవలం మైనార్టీ ఓట్లతో గెలుస్తున్నాడని ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు.మంత్రి శ్రీధర్ బాబు మేము పరిశీలిస్తున్నామన్నాడు.. ఇదేనా పరిశీలించడం అని బీజేపీ ఎంపీ ప్రశ్నించారు. 'మీకు నేను స్కూల్ తెస్తుంటే ఇలా బురదజల్లుతారా?. సుదర్శన్ రెడ్డి మెదడు మోకాలుకు జారింది.. ఇప్పుడు అరి కాళ్లకు జారుతుంది. చటాకు మెదడు ఉన్న ఎవడైనా మోడీతో మంచిగా ఉంటాడు. ట్రంప్ లాంటి వ్యక్తే మోడీతో మంచిగున్నాడు. కుర్చీలో దగ్గరుండి కూర్చోపెడుతున్నాడు. రేవంత్ ఒక లెక్కనా. రేవంత్ వస్తానంటే బీజేపీలోకి ఆహ్వానిస్తాం. దానికి ఎమ్మెల్సీ ఎన్నికలే నిదర్శనం. రాహుల్ గ్రహాంతరవాసి. సీఎం పదవి తొలగిస్తే రేవంత్ చూస్తూ ఊరుకుంటాడా? నిజంగా అదే జరిగితే వ్యక్తిగతంగా బీజేపీలోకి ఆహ్వానిస్తా. ఆయన్ను తీసుకుంటారా? లేదా అనేది మాత్రం నా చేతిలో లేదు. కిషన్ రెడ్డిని తిట్టాడు కాబట్టి ఆయన తీసుకుంటారా లేదా అనేది చూడాలి. బీజేపీ నేతలు సీఎం చెవిలో ప్రాజెక్టును అడ్డుకుంటున్నారని ఎలా అంటారు. కాంగ్రెస్ నేతలు, రేవంత్ కూడా నాకు మిత్రుడే. ఫ్యూచర్ సిటీకి లోటస్ అని పేరు పెడతాడేమో.. అందుకే మోడీని మంచోడని పొగుడుతున్నట్టున్నాడు. అలా పెట్టుకుంటామంటే కచ్చితంగా అనుమతిస్తాం. పసుపు బోర్డు గురించి విమర్శలు చేస్తున్న కవితపై స్పందించమని మా జిల్లా నేతలకు చెబుతా. అలాంటి ఔట్ డేటెడ్ లీడర్ల గురించి మనం మాట్లాడుకోవడం ఎందుకని ఎంపీ ధర్మపురి అరవింద్ స్పష్టం చేశారు.

## అగ్రకులాల నాయకులు తప్పులు చేస్తే చర్యలు తీసుకోరా..?

- కాంగ్రెస్ పార్టీపై సీనియర్ నేత మధుయాష్కీ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):,** కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరు అని మధుయాష్కీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడని ఆయన పేర్కొన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా? అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా నన్ను పిలవలేదు అని కాంగ్రెస్ సీనియర్ నేత మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను ఇటీవలే సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకే పార్టీ నుంచి ఎమ్మెల్సీ మల్లన్నను సస్పెండ్ చేసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. పలు సభల్లో రెడ్లను తీన్మార్ మల్లన్న బహిరంగంగా విమర్శించిన నేపథ్యంలోనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు రాజకీయ నిపుణులు పేర్కొన్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకే సస్పెండ్ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణా కమిటీ సంఘం తెలిపింది.

## బీఆర్ఎస్ చేసిన మంచి పనులు కప్పిపుచ్చే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఉత్తమ్ కుమార్ రెడ్డి విడుదల చేశారన్నారు. గత ప్రభుత్వం (బీఆర్ఎస్) చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచి పెట్టాలని చూస్తోందని, ఎస్ఆర్ఎస్పీ నీరు తగ్గినా కూడా కాళేశ్వరం ద్వారా రెండు పంటలకు సాగునీరు విడుదల చేశామని హరీష్ రావు చెప్పారు. మేడిగడ్డలోని ఒక్క బ్లాక్‌లోని ఒక పిల్లర్ మాత్రమే కుంగితే బీఆర్ఎస్ పై బురద జల్లి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ఇప్పుడు గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని, కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ రైతులకు అన్యాయం చేయవద్దని కోరారు. కల్లులేని కబోదుల్లగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. కాళేశ్వరం తెలంగాణకు వరప్రదయిని అని.. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కళ్లు తెరవాలని హరీష్ రావు సూచించారు.కాగా ప్రభుత్వ భూముల అమ్మకానికి కాంగ్రెస్ సర్కార్ పన్నాగం వేసిందని మాజీమంత్రి హరీశ్ రావు ఆరోపించారు. భూములు అమ్మే ప్రసక్తే లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఇంచు భూమిని కూడా అమ్మబోమని ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి.. ఇప్పుడు రూ. వేల కోట్ల విలువైన భూములను వేలం వేసేందుకు సిద్ధమవుతున్నారని ఆరోపించారు. హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియామకానికి గత నెల 28న టెండర్లు పిలవడం సర్కారు దిగజారుడుతనానికి పరాకాష్ఠ అన్నారు. తెలంగాణ దేశానికి రోల్‌మోడల్ అయిందని టెండర్ నోట్‌లో ప్రస్తావించారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతిని సాధించిన తెలంగాణను కాంగ్రెస్ 14 నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా హరీశ్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. రంగనాయక సాగర్‌లోకి నీటిని విడుదల చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

## బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకై మల్లన్న మాటలు

- ఏఐసీసీ అధినేతతో పోల్చుకునే స్థాయి మల్లన్నకు లేదు
- సమయం ఇచ్చినా స్పందించలేదు : మంత్రి సీతక్క ఆగ్రహం



**హైదరాబాద్,మార్చి5(జర్నలిస్ట్ వార్త):** ఏఐసీసీ అధినేత రాహుల్‌గాంధీతో తీన్మార్ మల్లన్న పోల్చుకునే స్థాయి అతనికి లేదని మంత్రి సీతక్క అన్నారు. మల్లన్న వ్యాఖ్యలపై ఆమె బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్యకర్తల శ్రమతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కొందరు నేతలు బీజేపీ, బీఆర్ఎస్ గొంతుకలై మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేయలేనిది తాము చేశామని.. అభినందించాల్సింది పోయి విమర్శలు చేస్తారా అని ప్రశ్నించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో పోల్చుకునే స్థాయి మల్లన్నది కాదని చెప్పారు. కులగణనపై అభ్యంతరాలు ఉంటే శాసనసమండలిలో మాట్లాడాలని అన్నారు. కులగణనకు 50 రోజుల సమయం ఇచ్చామని.. అది సరిపోదా అని మంత్రి సీతక్క నిలదీశారు. కాగా.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో మంత్రి సీతక్క, షబ్బీర్ అలీ, జానారెడ్డి, జీవన్ రెడ్డి, వీహెచ్ తదితరులు విడివిడిగా గాంధీభవన్‌లో సమావేశమయ్యారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై తమ అభిప్రాయాలను చెప్పాలని పీఏసీ సభ్యులను మీనాక్షి నటరాజన్ కోరారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై ఏఐసీసీ కార్యదర్శి వంశీ చంద్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మల్లన్న వ్యాఖ్యలను ఖండించారు. తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ మల్లన్న చేసిన వ్యాఖ్యలు కేవలం తన ఉనికి కోసమే అని చెప్పారు. తాను మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తెలిపారు. తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. ఎమ్మెల్సీ కవిత జైల్లో ఉండటంతో ఆమెను బయటకు తీసుకు రావడం కోసం బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి అమ్ముడుపోయిందని ఆరోపించారు. గతంలో కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇచ్చిందని అన్నారు. ముఖ్యమంత్రి నుంచి గ్రామ స్థాయి కార్యకర్త వరకు ప్రతి ఒక్కరూ తన గెలుపు కోసం సమష్టిగా కృషి చేశారని వంశీ చంద్ రెడ్డి పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై జానారెడ్డి స్పందించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని చెప్పారు. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదని హెచ్చరించారు. తప్పు చేసిన వాడిని క్షమించే గుణం తనదని అన్నారు. తనను ఎవరూ తిట్టిన తాను పట్టించుకోనని చెప్పారు. తీన్మార్ మల్లన్న సమావేశంతో తనకు ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరం. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం అడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. తమ నాయకులు తనను విమర్శిస్తే ఖండిస్తాలేరన్నారు. అలాగని సమర్థించడం లేదని చెప్పారు. ఎందుకో వారినే అడిగి తెలుసుకోవాలని జానారెడ్డి అన్నారు. తీన్మార్ మల్లన్న అంశం తనకు సంబంధం లేదని మాజీ ఎంపీ వీ. హనుమంతురావు అన్నారు. పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. మీనాక్షి నటరాజన్ తనను ఏమి అడగలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని మీనాక్షి నటరాజన్‌కు చెప్పానని హనుమంతురావు అన్నారు.

# ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

వరంగల్/మార్చి 5(జర్నలిస్ట్ వార్త):
వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ, పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న 5 మంది ముఠాను బుధవారం టాస్కోర్స్, మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో

1. పిల్ల నాగవెంకట రంగారావు (41), కుషాయిగూడ,హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్ష్మీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి(34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ పోలీసులు గుర్తించారు. ఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ వివరాలను వెల్లడిస్తూ, రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్, మట్టెవాడ పోలీసులు వ్యవసాయ శాఖ సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా



పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేశారు. అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైన కాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించడం జరిగింది. నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లుగా పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్కోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్, చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు గడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులు అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్స్ ను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్



హనుమకొండ/మార్చి5(జర్నలిస్ట్ వార్త): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కాగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వడ్డేపల్లి లోని ఎస్సార్ జూనియర్ కళాశాల, నారాయణ జూనియర్ కళాశాలల్లోని పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ రెండు కేంద్రాలలో పరీక్ష జరుగుతున్న తీరును అదనపు కలెక్టర్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో ఏర్పాట్ల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నిర్వహణకు సంబంధించిన అంశాలపై అదనపు కలెక్టర్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

## ఈ నెల 21న ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలు

### - హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి.వాసంతి

హనుమకొండ/మార్చి5(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లాలో 67 పరీక్షా కేంద్రాల ద్వారా ఈనెల 21న పదో తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు బుధవారం హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి డి. వాసంతి తెలిపారు. ఉదయం 9:30 సమయానికి ప్రారంభమై మధ్యాహ్నం12:30 గంటల వరకు పరీక్షలు ముగుస్తాయని తెలిపారు. మార్చి 21నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి వార్షిక పరీక్షలు కొనసాగుతాయని వివరించారు. కాంపోజిట్ కోర్స్ పరీక్షల సమయం మధ్యాహ్నం12 గంటల 50 నిమిషాల వరకు ఉంటుందన్నారు. ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలకు ఉదయం 9:30 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు డీఈవో వెల్లడించారు.

# సామాజిక వర్గ పరిధిలో కేసుల పరిష్కార ప్రయత్నం జరగాలి

### -'వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ




హనుమకొండ/మార్చి5(జర్నలిస్ట్ వార్త): కుటుంబం, సమాజంలోని వ్యక్తుల మధ్య వచ్చే వివిధ తగాదాలను పరిష్కరించే ప్రయత్నం సామాజిక వర్గ స్థాయిలోనే జరగాలి, అది కుటుంబానికి సమాజానికి మేలు చేస్తుందని బుధవారం వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ అన్నారు. వివాదాలను పోలీస్ స్టేషన్ కోర్టుల వరకు తీసుకువెళితే వ్యక్తుల మధ్య సంబంధాలు దెబ్బతింటాయని చెప్పారు. ఇలాంటి పరిస్థితులు సమాజానికి హానికరమని అన్నారు. ఈ విషయంలో సామాజిక వర్గాలకు సంబంధించిన పెద్దలు పోషించవలసిన పాత్రను గురించి చర్చించటానికి వచ్చే శనివారం రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ హనుమకొండకు హాజరవుతున్నారని తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు హనుమకొండలోని కాళోజి కళాక్షేత్రంలో జరిగే ఈ కార్యక్రమానికి అన్ని సామాజిక వర్గాలకు సంబంధించిన కమ్యూనిటీ మీడియేటర్లు హాజరు కావాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.సాయి కుమార్, వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, ఎం.రమేష్ బాబు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన కమ్యూనిటీ మీడియేటర్లు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

### - డిప్యూటీ కమిషనర్ రాజ మహేంద్ర నాయక్

**వర్ధన్నపేట/మార్చి5(జర్నలిస్ట్ వార్త):** సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు అవగాహన కార్యక్రమాలను చేపట్టారు. బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జనగాం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ మహేంద్ర నాయక్ ఆధ్వర్యంలో మొబైల్ ఫోన్ వినియోగము, సైబర్ నేరాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ కాలంలో మొబైల్ ఫోను వినియోగం పెరిగిపోయిందని పేర్కొన్నారు. ప్రతి నిమిషం మొబైల్ ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని అన్నారు. ప్రతిదీ కూడా మొబైల్ ఫోన్ తోనే లింకు ఉండడంతో మొబైల్ నెంబర్, బ్యాంక్ అకౌంటు, పాన్ కార్డు, పెన్షన్, వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మొబైల్ నెంబర్ అవసరం ఉంటుందని చెప్పారు. ఇది




అదునుగా తీసుకున్న సైబర్ సైబర్ నేరగాళ్లు ఇతరులకు ఏదో లేనిపోని ఆశలు చూపించి, సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు వారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల, ర్యాగింగ్, మత్తు పదార్థాలు వంటి తదితర అంశాలపై విద్యార్థినులకు అవగాహన చేశారు. ఇలాంటి పరిస్థితుల నుంచి తప్పించుకునేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. యువత ఇంటర్నెట్ పరిమితికి మించి వాడకూడదు, సైబర్ నేరగాళ్లు రోజుకు రీతిలో ప్రజలను మోసం చేసి డబ్బులను కాజేస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేసి మీ ఏటీఎం, పిన్ నెంబర్, సీవీవీ, బ్యాంకు ఖాతా తదితర వివరాలు కోరితే ఇవ్వరాదన్నారు. ఎవరైనా మీకు లాటరీ తగిలిందని కొంత డబ్బును సూచించిన బ్యాంకు ఖాతాలో జమ చేయాలని ఫోన్ కాల్ వచ్చినా, మీ పిల్లలు నేరాల్లో ఇరుక్కున్నారని, సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తే, వారిపట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇంటర్నేషనల్ కాల్స్ ఏమైనా వస్తే వాటిని లిఫ్ట్ చేయవద్దన్నారు.ఏ విధంగా అయినా మీరు మీ బ్యాంకు ఖాతా నుండి డబ్బును కోల్పోతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటి ఆపద సమయంలో సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా 100 లకు ఫోన్ చేసి పోలీసులకు, సైబర్ పోర్టల్ సేవలు పొందాలని కోరారు. విద్యార్థునులు బాగా చదువుకొని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్నారు. ఉన్నత ఉద్యోగాలు సాధించాలని, ప్రతి రంగంలో ముందుండాలని మహిళలపై, పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేలా నేటి తరం విద్యార్థులు తయారుకావాలని ఆకాంక్షించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏసీపి అంబటి నర్సయ్య, వర్ధన్నపేట సీఐ కొమ్మూరి శ్రీనివాస్ రావు, ఎస్సై చందర్, పాఠశాల అధ్యాపకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

వరంగల్/మార్చి5(జర్నలిస్ట్ వార్త): చాలా కాలంగా కోర్టులో పెండింగ్ లో వున్న కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని బుధవారం వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ నెల 8న నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని కోర్టు ప్రాంగణాల్లో నిర్వహించబడతాయన్నారు. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులతో రాజీ పడదగిన సివిల్ కేసులు, భూ వివాదాలు, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్‌ఫండ్ కేసులు, చెక్‌బౌన్స్‌కేసులు, వైవాహిక కేసులు, తగాదాలు, అన్ని రకాల ట్రాఫిక్ కేసులకు సంబంధించి, జాతీయ లోక్ అదాలత్‌నందు ఇరువర్గాల కక్షిదారులు అంగీకారయోగ్యమైన సత్వర పరిష్కారాన్ని ఈ లోక్ అదాలత్ ద్వారా పొందవచ్చన్నారు. ఇరువర్గాల కక్షిదారులు లోక్ అదాలత్‌ను సద్వినియోగించుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలను కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను సంప్రదించాల్సిందిగా పోలీస్ కమిషనర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# మా బంగారాన్ని మాకు ఇప్పించండి మహా ప్రభో

### -ఎస్బిఐ బ్యాంకు ముందు బంగారం చోరి బాధితుల ఆందోళన



**రాయపర్తి/మార్చి 5(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు ముందు బంగారం చోరి బాధితులు బుధవారం ఆందోళన చేపట్టారు. గత సంవత్సరం నవంబర్ 19 న ఎస్బిఐ బ్యాంకులో బారీ చోరీ లో దుండగులు 19 కిలోల బంగారాన్ని దొచ్చుకెళ్ళడం తో ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.బంగారం చోరి జరిగి దాదాపు మూడు నెలలు దాటినప్పటికీ తమ బంగారానికి విలువ కట్టివ్వకపోవడంతో బాధితులు అందోలకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము కుదువ పెట్టిన బంగారం కు ధర కట్టిస్తామని బ్యాంక్ అధికారులు చెప్పి తమను బ్యాంక్ చుట్టూ తిప్పిస్తున్నారని అన్నారు.పోయినా బంగారానికి తరుగు తీసి డబ్బులు చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెపుతున్నారని అన్నారు.తమ బంగారానికి మార్కెట్ ధర చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు.పోయినా బంగారానికి డబ్బులు చెల్లించకుండా అధికారులు బ్యాంక్ చుట్టూ తిప్పుతూ ఇబ్బందులు పెడుతున్నారని వాపోయారు.ఉన్నత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని అన్నారు.


# స్త్రీనిధి రుణాలు గోల్ మాల్..

## -నిజాయితీకి నిందలా..?

- -మండలంలో కోట్ల రూపాయల కుంభ కోణం
- -పనితీరు మార్చుకోవాలన్నందుకు పరోక్ష దాడి
- -వారు చేస్తున్న ఆరోపణ అవాస్తవం
- -అవినీతి చిట్టా.. అధికారుల దృష్టికి
- -సొమ్ము రికవరీ చేసే వరకు ఉపేక్షించేది లేదు
- -మీడియా సమావేశంలో ఏపియం బీరవల్లి రాంబాబు



**కల్లూరు/మార్చి5(జర్నలిస్ట్ వార్త) :** మండలంలో స్త్రీనిధి రుణాలు గోల్ మాల్ అయ్యాయని,సెర్ప్ లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు డ్వాక్రా సభ్యుల నుంచి స్త్రీనిధి రుణాలు రికవరీ చేసినప్పటికీ జమ చేయకపోవడంతో ప్రశ్నించినందుకు కావాలనే నిందారోపణ చేస్తున్నారని బుధవారం స్త్రీ శక్తి భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏపిఎం బీరవల్లి రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 31 గ్రామపంచాయతీలకు 7 క్లస్టర్లు ఉన్నాయని 46 మంది గ్రామ దీపికలు పనిచేస్తున్నారని తెలిపారు.1693 డ్వాక్రా గ్రూపులు ఉండగా అధికారుల నిర్లక్ష్యం వల్ల 900 గ్రూపులు మాత్రమే కొనసాగుతున్నాయని తెలిపారు. ఉన్న గ్రూపులలో స్త్రీ నిధి రుణాలు రికవరీ సక్రమంగా కాకపోవడంతో అనుమానం వచ్చి ఒక కస్టర్ ని ఆడిట్ చేయించడం జరిగిందని తెలిపారు. ఆడిట్ లో సుమారు 54 లక్షల రూపాయలు గోల్ మాల్ జరిగినట్లు నిర్ధారించడం జరిగిందని అన్నారు. అందులో కొంతమంది ఉద్యోగులు తప్పు చేసినట్లు ఒప్పుకొని రికవరీ చేస్తామని లిఖితపూర్వకంగా రాసి ఇచ్చినట్లు తెలిపారు.ఈ క్రమంలో శ్రీనిధి రుణాలు రికవరీ చేయడం కోసం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి నిధులు రికవరీ చేయాలని ఆదేశించడంతో సొమ్ము రికవరీ చేయాల్సి వస్తుందని అవినీతికి పాల్పడిన కొంతమంది ఉద్యోగులు కావాలనే దురుద్దేశంతో వారితో అసభ్యంగా మాట్లాడానని నిందలు వేస్తున్నారని అన్నారు. కానీ వారు ఆరోపిస్తున్న ఆరోపణలో ఎటువంటి వాస్తవం లేదని కేవలం విధి నిర్వహణ గురించి మాత్రమే మాట్లాడటం జరిగిందని తెలిపారు. పనితీరు సక్రమంగా లేని 15 మందికి మెమో జారీ చేయడంతో సమస్యని మరింత ఉధృతం చేస్తూ అస్సలు విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వెల్లబుచ్చారు. మండలంలో స్త్రీనిధి రుణాలు అవకతకలు జరిగినట్లు రికార్డు పరమైన ఆధారాలు ఉన్నట్టు తెలిపారు. ముందస్తుగానే మండలంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు. ఏ పంచాయతీలో ఎంత అవినీతి జరిగిందో లెక్కలతో సహా జిల్లా కలెక్టర్ , ప్రాజెక్టు డైరెక్టర్ కి అందజేయనున్నట్టు తెలిపారు. ఎవరు ఎన్ని నిందలు వేసిన ఉన్నత అధికారుల సహకారంతో నిధులు రికవరీ చేపిస్తామని అన్నారు. అయితే ఇంత అవినీతి జరుగుతుంటే గత పది సంవత్సరాల నుండి సెర్ప్ అధికారులు ఎందుకు స్పందించలేదని మండలంలో చర్చనీయంగా మారింది. అవినీతికి



పాల్పడిన వారికి కొమ్ముకాశారా..? అనే అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. స్త్రీనిధి రుణాల అవకతవకల్లో ఎవరి ప్రమేయం ఎంతుందనేది తెలియాలంటే మండలంలో అన్ని క్లస్టర్లను నిష్పక్షపాతంగా ఆడిట్ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు. పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా ఆడిట్ జరిగితే కోట్ల రూపాయలు స్త్రీనిధిలో జమ అవుతాయని అంటున్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖ పిడి దృష్టి సారించి స్త్రీనిధి రుణాలు రికవరీ చేయించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. వాస్తవాలను వెలికి తీసే క్రమంలో ఏం జరుగుతుందో వేచి చూడాల్సిందే మరి.

# జర్నలిస్టులకు ప్రమాద బీమా పంపిణీ అభినందనీయం

**- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి/మార్చి5(జర్నలిస్ట్ వార్త):** భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరమని అన్నారు. భవిష్యత్తు ప్రణాళికలు ఉద్దేశించి, తమ కుటుంబాల పరిరక్షణ కోసం ప్రమాద బీమా అవసరమన్న సంగతే మరిచిపోతారు. సహజంగా ప్రతి ఒక్కరి పరిస్థితి ఇలాగే తయారయిందన్నారు. టీ.ఎస్.జె.యూ ఆద్వర్యంలో జర్నలిస్టుల ప్రొటెక్షన్ కోసం ప్రమాద బీమా ఏర్పాటు చేసి తన చేతుల మీదుగా అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగొని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలిసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం టీఎస్ జెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు, గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు, కడపాక రవి, కోశాధికారి గా సంగెమ్ శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమౌళి, బొల్లపెల్లి జగన్, ఈసి సభ్యుడు కె. దేవేందర్ మీడియా ఇంచార్జి కార్కూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక డంపులు నిలువ చేస్తే కఠిన చర్యలు

**- వర్ధన్నపేట ఎస్సై బి. చందర్**



వర్ధన్నపేట/మార్చి5(జర్నలిస్ట్ వార్త): ప్రభుత్వ నిషేధిత అక్రమ ఇసుక డంపులు నిలువ చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట ఎస్సై బి. చందర్ తెలిపారు. బుధవారంఇల్లంద గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను సీజ్ చేశారు. అక్రమంగా ఇసుక తరలించేందుకు ప్రయత్నించిన, ఇసుక నిల్వలు చేసినా ఫలితం కఠినంగానే ఉంటుందన్నారు. ఇప్పటికైనా నేర నియంత్రణకు పాల్పడకుండా తమ ఉద్దేశ్యాలను మార్చుకోవాలని సూచించారు. అక్రమ వ్యవహారాలకు పాల్పడి నేరస్తులుగా మారకుండా ప్రత్యామ్నాయ పనులను వెతుక్కోవాలని తెలిపారు. వర్ధన్నపేట మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాకు అలవాటు పడి జీవనం కొనసాగించిన వారికి ఇదొక మార్గదర్శనం అన్నారు. కట్టడి చేస్తున్నామని భావించడం మానేసి బ్రతుకు తెరువు కోసం అనేక మార్గాలు ఉన్నాయి. అలాంటి మార్గాల కోసం అన్వేషిస్తే తప్పక మంచి ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు.

# చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాలి



తల్లాడ/మర్చి5(జర్నలిస్ట్ వార్త): వేసవి కాలం ని దృష్టిలో పెట్టుకొని మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని మండలంకాంగ్రెస్ నాయకులు ఎర్రి కృష్ణారావు, రేగళ్ల శ్రీనివాసరావు మల్లారం, ప్రజల నాయకుడు సిపిఎం పార్టీ సత్తెనపల్లి రాఘవులు, తల్లాడ మండల పరిధిలో పోలీస్, స్టేషన్ రోడ్డు ఏరియాలో పాత బస్టాండ్ ఏరియాలో అంబేద్కర్ సెంటర్ పరిధిలో ఏరియాలతోపాటు రెవెన్యూ మండల డెవలప్మెంట్ కరెంట్ సబ్ స్టేషన్ ఏపీఓ వివిధ కార్యాలయాలు ఉన్న చోట చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కోరారు. బుధవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ మార్చి మొదటి వారంలోనే విపరీతమైన ఎండలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే మండల పరిధిలో చదివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహం తీర్చారాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలు వారి అవసరాల నిమిత్తం ప్రతి పనికి మండల హెడ్ క్వార్టర్ కు వివిధ గ్రామాల నుండి వచ్చేటటువంటి ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించి వారి దాహార్తి తీర్చాలని వారు సంబంధిత అధికారులను కోరారు.

# లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





భూపాలపల్లి/మర్చి5(జర్నలిస్ట్ వార్త): కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని బుధవారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన వారికి ఆలయ నిర్వహకులు ఘనస్వాగతం పలికారు. ఈనెల 9వ, తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగుతున్న జాతర ఏర్పాట్లను కలెక్టర్ పర్యవేక్షించారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్థవంతమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేసవికాలం సమీపించిన కారణంగా జాతర సమీపంలో మంచినీటి సదుపాయం కల్పించాలన్నారు. పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, అధికారులకు, నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ నియంత్రణ, మెడికల్ క్యాంప్‌ల ఏర్పాటు, తాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, తాత్కాలిక మరుగుదొడ్లు, భక్తులు పుణ్య స్నానాలు చేసేందుకు సౌకర్యాలు వంటి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. వాహనాలు పార్కింగ్ చేసేందుకు పార్కింగ్ స్థలాన్ని గుర్తించి వాహనాలు క్రమబద్ధీకరణకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులు, నిర్వాహకులు కలిసి సమన్వయంతో పనిచేసి భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వారి వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా మధుసూదన్, ఆర్ డబ్ల్యు ఎస్ఈఈ నిర్మల, విద్యుత్ డీఈ పాపిరెడ్డి, ఆలయ ఈవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



**రాయపర్తి/మార్చి5(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డీఈవో గా శివకుమార్, ఎంఈఓగా సాత్విక్, పాఠశాల హెచ్ఎంగా సంకీర్తన,కొంతమంది ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి మామునూరి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటివి దోహపడతాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్,ఉపాధ్యాయులు స్వాతి, శ్రీదేవి, లక్ష్మి, మురళి ,వివేక్, నరేష్,రాజేంద్రప్రసాద్ లు పాల్గొన్నారు.

# డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటిన ప్రతిభ కళాశాల విద్యార్థులు




SK RAFI PASHA
B.COM (CA)
H.T.NO:131232024
7.61 SGPA



G.NAVYA, BSC (BZC)
H.T.NO:131233005
9.01 SGPA



R UMARANI, BSC (MCCS)
H.T.NO: 131234008
8.67 SGPA



PRATIBHA DEGREE COLLEGE,
Recognised by the Govt. of T.S. R.C.No. APSCHE/UG/AC-5/SEC/96
Affiliated to Kakatiya University - 931/84/Affln/Ku/1996
Chandrupatla Road, KALLOOR - 507 209, Khammam Dist.

Ref. No. Date: 05-03-2025

PRINCIPAL
Pratibha Degree College
Kalluru, Khammam Dt-507 209

కల్లూరు/మార్చి5(జర్నలిస్ట్ వార్త): ప్రతిభ కళాశాల విద్యార్థులు డిగ్రీ ఫలితాల్లో సత్తా చాటారని ప్రతిభ ఎడ్యుకేషనల్ సొసైటీ కల్లూరు సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ లక్కినేని రఘు , ప్రతిభ విద్యాసంస్థల చైర్మన్ లక్కినేని ప్రసాద్ అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీ ప్రకటించిన ఒకటి, మూడు,ఐదవ సెమిస్టర్ డిగ్రీ ఫలితాలలో ప్రతిభ డిగ్రీ కళాశాల, కల్లూరు విద్యార్థులు ప్రతి సబ్జెక్టులో ఓ గ్రేడ్ సాధిస్తూ యూనివర్సిటీ స్థాయిలో ర్యాంకులు పొందుతూ విజయ ఢంకా మ్రోగించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ ఐదవ సెమిస్టర్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు బీఎస్సీ (బీ జెడ్ సి) గ్రూప్ లో జి. నవ్య 9.01 యూనివర్సిటీ ర్యాంక్, ఎం. గౌతమి 8.85, బిఎస్సీ (యంసిసిఎస్) గ్రూప్ లో ఆర్. ఉమారాణి 8.67, బీకాం( సి ఎ) గ్రూప్ లో ఎస్కె .రఫీ పాషా 7.61, పి. శివశంకర్ 7.35 , బి ఏ (హెచ్ ఈ పి )గ్రూప్ లో ఎండి అఫ్రా 8.51 యూనివర్సిటీ ర్యాంకులు సాధించిన మా విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రామల ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి. నాగేశ్వరరావు అధ్యాపక బృందం తదితరులు ఉన్నారు.



# డాక్టర్ లక్కినేని రఘు కి ఏఐసీసీ నాయకుల పరామర్శ

కల్లూరు/మార్చి5(జర్నలిస్ట్ వార్త): మేజర్ గ్రామపంచాయతీ కల్లూరు మాజీ సర్పంచ్ కల్లూరు మండల మాజీ జడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘుని ఏఐసీసీ క్రైస్తవ సంఘ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పిఎన్ఆర్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం క్రైస్తవ నాయకులు ఆయన స్వగృహంలో ప్రమర్శించారు. ఇటీవల కంటి శస్త్ర చికిత్స చేయించుకొని తమ నివాస గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న. ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ప్రజాసేవలో యధావిధిగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన అనేక క్రైస్తవ కార్యక్రమాలలో వారు అందించిన సహకారాన్ని గుర్తు చేసుకుంటూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ రాష్ట్ర నాయకులు రెవరెండ్ పి ఏనోశ్ కుమార్ ఆధ్వర్యంలో ఎ సి సి మండల కమిటీ అధ్యక్షులు శాలువాలతో ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి బ్రదర్ ధర్నాసి బాలరాజు, మండల అధ్యక్షులు పాస్టర్ పి ఎబినేజర్, ఉపాధ్యక్షులు పాస్టర్ పి దయాకర్, ప్రధాన కార్యదర్శి పాస్టర్ ఎంజాన్ పరంజ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ, పాస్టర్ ఆధురి రాజశేఖర్, కోశాధికారి స్టీఫెన్ పాల్ తదితర పాస్టర్లతో పాటుగా బంజారా నాయకులు టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోతు కృష్ణ ఉన్నారు.

# ప్రభుత్వం ఏర్పాటు చేసిన షమిం అక్తర్ రిపోర్టులో ఉన్న లోపాలను సరి చేయాలి

**గంగారపు శ్రీనివాస్ మాదిగ**
**ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి**




**ధర్మసాగర్/మార్చి5(జర్నలిస్ట్ వార్త):** ఎస్సీల వర్గీకరణ కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ షమిం అక్తర్ నివేదికలో ఉన్న లోపాలను సరి చేసి ఎస్సిలలోని ఉన్న అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలనీ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రములోనీ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపెల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం డప్పుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో 30 ఏళ్లుగా జరిగిన పోరాటం మాదిగలకు న్యాయంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ వాట రావాలని అన్నారు ఇప్పుడు తెలంగాణాలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు 11 శాతం రావల్సి ఉండగా కమిషన్లో ఉన్న లోపం కారణంగా మాదిగలకు 9 శాతం మాత్రమే వచ్చిందని దాన్ని వెంటనే సవరించి మాదిగల జనాభా ప్రకారం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మరో ఉద్యమానికి సిద్ధమవుతమని హెచ్చరించారు. ఉమ్మడి ఎస్సీలను మూడు గ్రూపులుగా కాకుండా పాత పద్ధతిలో ఉన్న విధంగా నాలుగు ఏ బి సీ డీ లుగా వర్గీకరణ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మాదిగ మండల అధ్యక్షులు, సింగారపు పవన్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి,ఎంఆర్పిఎస్ ఎంఎస్పీ మండల నాయకులు డప్పు కళాకారులు తదితల పాల్గొన్నారు.

# భవిష్యత్తు రూపురేఖలు మార్చేది చదివే


## - వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్




వైరా/మార్చ్5(జర్నలిస్ట్ వార్త): విద్యార్థుల భవిష్యత్తు రూపురేఖలు మార్చేది చదివే నని -వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ అన్నారు. బుధవారం వైరా మండలం సిరిపురం కేజీ ఉన్నత పాఠశాలలో గ్రామ వాస్తవ్యులు (గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్న షేక్ లతీఫ్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వర ప్రసాద్ చేతుల మీదగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని శాలువాతో ఘన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్, పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి ఆర్థిక సహాయం

## - మెరిగే సుప్రజా యాదవ్





**సత్తుపల్లి/మార్చి5(జర్నలిస్ట్ వార్త):**
శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం బిగ్ బాస్ ఫేమ్ కిరాక్ సీత( మెరుగు సుప్రజా యాదవ్) తనవంతుగా రూపాయలు 10116/ ఆర్థిక సాయం అందించారు.బుధవారం ఆలయకమిటీ బాధ్యులు ద్రోణరాజు మల్లికార్జున శర్మ మాట్లాడుతూ సత్తుపల్లి పట్టణంలోని ద్వారకా పురి కాలని రోడ్డు నం -7 లో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం రూ.10116/- తనవంతు సహాయం గా అందజేశారని తెలిపారు. మరికొంతమంది దాతలు ఆలయ అభివృద్ధి కి ఆర్థిక సహాయం అందజేసారన్నారు. ఈ నెల 9 తారీఖు నా ఆలయ ప్రతిష్ఠ మహోత్సవం అంత్యంత వైభవంగా జరిపించనున్నట్లు ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# తల్లాడ మండలం ఎంపీడీవో గా సురేష్ బాబు



తల్లాడ/మార్చ్5(జర్నలిస్ట్ వార్త): తల్లాడ ఇంచార్జ్ ఎంపీడీవో గా ఏనుగు సురేష్ బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన ఎంపీడీవో చంద్రమౌళి పదవీ విరమణ పొందిన విషయం తెలిసిందే ఇటీవల కల్లూరు మండలం నుండి ఎంపీఓగా బదిలీపై తల్లాడకు వచ్చిన సురేష్ బాబుకు ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు

# ఫోన్‌ట్యాపింగ్ నిందితులపై ఇంటర్‌పోల్‌కు సిబిఐ

### ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులపై రెడ్‌కార్నర్ నోటీసులు జారీచేయాలని కోరిన దర్యాప్తు సంస్థ

హైదరాబాద్ **మార్చి5(జర్నలిస్ట్ వార్త):** ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులైన మాజీ ఎస్ఐబి చీఫ్ ప్ర భాకర్‌రావు, ఓ తెలుగు న్యూస్ చాన ల్ ఎండి శ్రవణ్‌రావులకు సిబిఐ రెడ్ కార్నర్ నోటీసులు ఇవ్వాలని ఇంటర్ పోల్‌కు సిఫారసు చేసింది. ఈ క్రమంలోనే విదేశాల్లో ఉన్న ఆ ఇద్దరిపై రెడ్ కార్నర్ నోటీసులు ఇచ్చే ప్రక్రియకు మార్గం సుగమం అయింది. హైదరాబాద్ పోలీసులు ఇచ్చిన అన్ని పత్రాల తో సంతృప్తి చెందిన సిబిఐ ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసు జా రీచేయాలని ఇంటర్ పోల్‌ను కోరిం ది.సిబిఐ జారీ చేసిన నోటీసు లతో 196దేశాల ప్రతినిధులను ఇంటర్‌పో ల్ అప్రమత్తం చేయనుంది. ఇన్ని రోజులు అమెరికాలో ఉన్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఆ దేశం వదిలి వెళ్లిపోయినట్లుగా తెలుస్తోంది. బెల్జియంలో శ్రవణ్‌రావు, కెనడాలో ప్రభాకర్‌రావు తలదాచుకున్నట్లుగా అధికారులు గుర్తించారు. ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు అన్ని దేశాలకు చేరిన నేపథ్యంలో ఏ క్షణంలోనైనా నిందితులను హైదరాబాద్ తీసుకొచ్చే ఆలోచనలో తెలం గాణ పోలీసులు ఉన్నారు.

**ప్రభాకర్‌రావు కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్!**

%ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రణీత్‌రావు అరెస్టయిన వెంటనే ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విదేశాలకు వెళ్లిపోయారు. ఈ కేసును విచారించిన ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ప్రణీత్‌రావు వాంగ్మూలం ఆధారంగా ప్రభాకర్‌రావు కనుసన్నల్లో ట్యాపింగ్ వ్యవహారమంతా జరిగిందని నిర్ధారించింది. ఎ1గా ప్రభాకర్‌రావు పేరును చేర్చింది. అటుపై ఆయన ఆమెరికాలో ఉన్నట్లు గుర్తించింది. అయితే ఈ లోపు ప్రభాకర్‌రావుపై నాన్‌బెయిలబుల్ వారెంట్లు, లుక్ అవుట్ నోటీసులు జారీ అయ్యాయి. అయితే తనకు ఆరోగ్యం బాగోలేదని, ఇప్పట్లో హైదరాబాద్ రాలేనని ప్రభాకర్‌రావు సమాచారమిచ్చారు.



కావాలంటే వర్చువల్‌గా విచారణకు హాజరవుతానని తెలియపర్చారు. ప్రభాకర్‌రావు పంపిన లేఖను పోలీసులు నాంపల్లి కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సదరు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. ప్రభాకర్‌రావుతో పాటు ఈ కేసులో ఎ6గా ఉన్న శ్రవణ్‌రావును కూడా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. అయితే శ్రవణ్ ఆచూకీని గుర్తించలేకపోయామని పోలీసులు కోర్టుకు తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పోలీసులు ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు చేశారు. ఇందులో కీలక నిందితులుగా భావిస్తున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావు జాడ తెలియ రాలేదు. వీరిని పోలీసులు విచారిస్తే ఈ కేసుకు ముగింపు దశకు రానుంది. ఈ కేసు గురించి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను నిందితులు తమ వేగుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ఇద్దరి నిందితుల చుట్టూ ఉచ్చు బిగిస్తుందని తెలుసుకున్న వీరు అమెరికా నుంచి మకాం మార్చినట్టు వార్తలొస్తున్నాయి. నిందితులు ఏ దేశం పౌరసత్వం ఉన్నప్ప టికీ, వారిని అరెస్టు చేసి విచారించే అధికారం ఇంటర్‌పోల్‌కు ఉందని ఓ పోలీసు అధికారి చెబుతున్నారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు తర్వాత ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు అమెరికాకు వెళ్లిపోయారు. హైదరాబాద్ పోలీసులు పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ ఏదో ఒక కుంటి సాకు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. అనారోగ్యం వల్ల అమెరికాలో ఉంటున్నానని మొన్నటివరకు ప్రభాకర్‌రావు సాకులు చెప్పారు . ఇక శ్రవణ్‌రావు అయితే అమెరికా నుంచి దుబాయ్‌కి చక్కర్లు కొడుతున్నట్లు ఆ మధ్య కొందరు రాజకీయ నేతలు బాహాటంగానే చెప్పుకొచ్చారు.

# గోదావరి జలాలతో సస్యశ్యామలం


## -రైతులు రాజులు చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### -మంత్రి తుమ్మల కల సాకారం -హర్షం వ్యక్తం చేసిన రైతులు






కల్లూరు/మార్చి5(జర్నలిస్ట్ వార్త): గోదావరి జిల్లాలతో సస్యశ్యామలం చేయాలని, రైతును రాజును చేసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల అన్నారు. బుధవారం కొత్తూరు వద్ద మొదటి లిఫ్టు పంపును ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూఉమ్మడి ఖమ్మం జిల్లా లో గోదావరి జలాలతో సస్యశ్యామలం చెయ్యాలన నా చిరకాలం స్వప్నం సాకారం అయ్యింది. అందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ వద్ద మూడు లిఫ్టులు పనిచేస్తుండడంతో అశ్వాపురం వద్ద బిజీ కొత్తూరు వద్ద మొదటి లిఫ్టు పంపు మోటార్ ను ఆన్ చేయగా అక్కడి నుండి గోదావరి జలాలు ములకలపల్లి మండలం పూసగూడెం రెండవ లిఫ్టుకు అక్కడ నుండి కమలాపురం మూడువ లిఫ్టుకు చేరుతాయన్నారు.దీంతో గోదావరి పరవళ్ళు తొక్కుతున్న అద్భుత ఘట్టనికి ఆవిష్కరిత్తమైందితెలిపారు. ఖమ్మం జిల్లా లో వైరా, మధిర,సత్తుపల్లి ఆయకట్టుఉందిని,సాగరు ఆయకట్టుకు నీటి ఎద్దడి ఉంటే పంటలు ఎండిపోకుండా సాగర ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ ద్వారా నీటి ఎద్దడి తీర్చేందుకు తాను పడ్డ కష్టానికి ఫలితం వచ్చిందన్నారు.అశ్వాపురం బిజీ కొత్తూరు దగ్గర మొదటి లిఫ్టు పంప్ హౌస్ నుండి 1500 క్యూసిక్ నీరు వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజీవ్ కెనాల్ కు చేరుతుందని. ఇక మూడు లిఫ్టు ద్వారా ఎత్తిపోసిన గోదావరి జలాలు ఏనుకూరు వద్ద సాగర్ కెనాల్కు చేరుతాయని తెలిపారు. ఈ కెనాల్కు రాజీవ్ కెనాల్గా నామకరణం చేసినారాని గుర్తు చేశారు. ఈ కెనాల్ లో గోదారమ్మ పరవాలే వైరా రిజర్వాయర్ లోకి చేరుతాయని,. అక్కడినుండి సాగర్ ఆయకట్టు గ్రావిటీ కెనాల్ ద్వారా పంటపొలాలను చేరుతుంది 1,30,000 ఎకరాల ఆయకట్టుకు నీటి ఎద్దడి లేకుండా సీతారామ ప్రాజెక్ట్ భరోసాగా నిలిచింది. కృష్ణా బేసిన్ గోదావరి బేసిన్ ను అనుసంధానం చేస్తూ గోదావరి నీళ్లు వైరా రిజర్వాయర్ కి చేరేలా పట్టుదలతో కృషి చేసిన మంత్రి తుమ్మలను అపర భగీరధుడు మంత్రి తుమ్మల అని ఉమ్మడి జిల్లా రైతులు కొనియాడారు. దశాబ్దాల



సాగునీటి కలని సాకారం చేస్తూ గోదారమ్మ పరవాళు ్ళ తొక్కుతూ బీడు భూములను సస్యశ్యామలం చేయడానికి ఖమ్మం జిల్లా రైతుల పక్షాన తాను రైతులకు చేయాలన్న ఆకాంక్ష పట్టుదల చూసి ఇతనే మా ప్రజా నాయకుడని బహిరంగంగా నినాదాలు చేస్తూ తుమ్మలకు జేజేలు పలికారు. .గోదావరి జలాలు పరవళ్ళు తొక్కుతూ వస్తుంటే రైతులు సంతోషంతో గోదావరి జలాలకి పూజలు చేస్తూ భావోద్వేగానికి గురి అయ్యారు. దశాబ్దాల కల నెరవేరిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి తుమ్మలను కొని ఆడారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్పన ఆత్మహత్యయత్నం కేసులో కొత్త ట్విస్ట్



హైదరాబాద్:**మార్చి5(జర్నలిస్ట్ వార్త):**
సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం కేసులో కొత్త ట్విస్ట్ చోటు చేసుకుంది. అసలు కల్పన తాను ఆత్మహత్యకు పాల్పడ లేదని పోలీసులకు తెలిపారు. తన కూతురితో జరిగిన గొడవ కారణంగా నిద్ర మాత్రలు మోతాదు మించి వేసుకున్నాను అని ఆమె పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో స్పష్టం చేసింది. కెపిహెచ్‌బి పోలీసులు దీనిపై ప్రెస్ నోట్ కూడా విడుదల చేశారు.కల్పన తన భర్తలో కలిసి ఐదు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోని విల్లాలో ఉంటున్నారని.. ఆమె కుమార్తెని కూడా హైదరాబాద్‌కు వచ్చి చదువుకోవాలని కోరగా.. ఆమె అందుకు నిరాకరించిందని పోలీసులు తెలిపారు. ఈ విషయంపై ఇద్దరికి మనస్పర్థలు కూడా వచ్చాయని పేర్కొన్నారు. ఈ బాధతోనే కల్పన మోతాదుకు మించి నిద్ర మాత్రలు వేసుకున్నారని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి ప్రమేయం లేదని కల్పన వెల్లడించారని పేర్కొన్నారు.కాగా, ఈ విషయంపై కల్పన కుమార్తె కూడా ఉదయం మీడియాతో మాట్లాడారు. తన తల్లి ఆత్మహత్యాయత్నం చేయలేదని.. దయచేసి అవాస్తవాలను ప్రచారం చేయవద్దని ఆమె కోరారు

# జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు



**మార్చి5(జర్నలిస్ట్ వార్త):**
జనసేన తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరును ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ కార్యాలయం ప్రకటన జారీ చేసింది. సాధారణ ఎన్నికల్లో ఆయన అనకాపల్లి నుంచి జనసేన తరపున ఎంపీగా పోటీ చేయాలని భావించారు. అయితే పొత్తులో భాగంగా ఆ స్థానం బీజేపీకి ఇచ్చారు. పొత్తు కోసం సీటును త్యాగం చేశారు. పార్టీ అభ్యర్థుల విజయం కోసం పని చేశారు. ఆ తర్వాత రాజ్యసభ సీటు వస్తుందనే ప్రచారం జరిగింది. అందులో సీట్లు తక్కువగా ఉండటంతో ఎమ్మెల్సీగా అవకాశం ఇద్దామని సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. తాజాగా శాసనమండలిలో ఐదు స్థానాలు ఖాళీ అయ్యాయి. అందులో ఒక స్థానం జనసేనకు దక్కనుంది. ఇప్పుడు ఆ సీటుకు నాగబాబు పేరుని ప్రకటించారు. నాగబాబుకు కార్పొరేషన్ పదవి ఇస్తారనే ప్రచారం జరిగినా తాజా పరిణామాలతో వాటికి అడ్డుకట్ట పడింది. మంత్రివర్గంలోనూ నాగబాబుకు చోటు కల్పిస్తామని చంద్రబాబు గతంలో ప్రకటించారు. ఆ విషయంలో కొంత స్పష్టత రావాల్సి ఉంది. జనసేన జారీ చేసిన ప్రకటనలో ఎమ్మెల్సీగా నాగబాబు పేరుని ఖరారు చేశారని నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవాలని పేర్కొన్నారు. మంత్రి పదవి విషయం ముఖ్యమంత్రి చంద్రబాబుకే వదిలి వేసినట్లు తెలుస్తోంది.

# కేదార్‌నాథ్ యాత్రికులకు కేంద్రం శుభవార్త

న్యూఢిల్లీ:**మార్చి5(జర్నలిస్ట్ వార్త):**
ప్రముఖ శైవ క్షేత్రం కేదార్‌నాథ్‌కు వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కేదార్‌నాథ్‌లో రోప్‌వే నిర్మాణానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినేట్ సమావేశంలో రూ.4,081 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుకుప్ర గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సోన ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ 12.9 కిలో మీటర్ల వరకూ సాగే ఈ రోప్‌వే పూర్తైతే.. 8-9 గంటల పాటు సాగే ట్రెక్కింగ్ ప్రయాణాన్ని.. కేవలం 36 నిమిషాల్లో పూర్తి చేస్తుంది.ప్రస్తుతం కేదార్‌నాథ్‌కి వెళ్లే భక్తులు గౌరీకుండ్ నుంచి కాలినడకన, గుర్రాలపై లేదా హెలికాప్టర్ ద్వారా కేదార్‌నాథ్ చేరుకోవాలి. కానీ, ఇప్పుడు రోప్ వే ఈ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా వృద్ధులు, దివ్యాంగ యాత్రికులకు మరింత సమ్మిళిత అనుభవాన్ని అందిస్తుంది.

